ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.28.06.2025 సమయం.18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రానికి దాదాపు సగం ఆదాయం సమకూరుస్తున్న హైదరాబాద్ ను మరింత మెరుగ్గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.
2. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు 12000 నుంచి 18748 రూపాయలకు పెంచామని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చెప్పారు.
3. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.
4. జిహెచ్ఎంసి అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఇందిరా కంటిన్లుగా మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా BRS పార్టీ ఈరోజు ధర్నా చేపట్టింది.

----------------------

**CM:** రాష్ట్రానికి దాదాపు సగం ఆదాయం సమకూరుస్తున్న హైదరాబాద్ ను మరింత మెరుగ్గా తీర్చి దిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి లో PJR ఫ్లై ఓవర్ ను ప్రారంభించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నగర అభివృద్ధిని వ్యూహాత్మకంగా చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వానికి రాజకీయాలతో సంబంధం లేదనీ, అభివృద్ధి పై దృష్టి పెట్టి, తెలంగాణా రైజింగ్ 2047 లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే 100 రోజుల్లో కోర్ అర్బన్ ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని ముఖ్యమంత్రి చెప్పారు.

**MSL**

-----------------------

**PV**

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులు ఇతర నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ముఖ్యమంత్రి నరసింహారావు తైలవరణ చిత్రానికి పుష్పం కట్టించినట్లు అధికార ప్రకటన తెలియజేసింది. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఇతర మంత్రులు ట్యాంక్బండ్ రోడ్డులో పివి జ్ఞానభూమిని సందర్శించి దివంగత నేతకు నివాళులర్పించారు భారతీయ జనతా పార్టీ ఎంపీ లక్ష్మణ్ మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రావు బిజెపి ప్రతినిధి పివి నరసింహారావు మనవడు ఎన్.వి సుభాష్ కూడా మాజీ ప్రధానమంత్రి కి నివాళి అర్పించారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం మాజీ ప్రధానమంత్రి విశిష్టతను గుర్తించి ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది అని గుర్తు చేశారు బీ ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి సంఘుసంస్కర్త అని బహు భాషావేత్త కవి రాజనీతిజ్ఞుడని పేర్కొన్నారు తెలంగాణలో గతంలో ఉన్న బీ ఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయానికి, హైదరాబాదులో నెక్లెస్ రోడ్డుకి ఆయన పేరు పెట్టడం ద్వారా ఆయనను గౌరవించిందని తారక రామారావు చెప్పారు.

**DESK**

------------------------

**JURALA**

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టును నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి ఈరోజు సందర్శించారు. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ  జూరాల మీద ఉన్న బ్రిడ్జి కు అదనంగా మరో బ్రిడ్జి నిర్మాణం కోసం 100 కోట్లు నిధులు మంజూరు చేస్తామని అదేవిధంగా గద్వాల ప్రజల కోరిక మేరకు ర్యాలంపాడు రిజర్వేర్ నాలుగు టిఎంసి నీటిని నిలిపేందుకు వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో నాలుగు గేట్ల ఇనుప తాళ్లు (రోప్లు) తెగిపోయిన నేపథ్యంలో వాటిని పరిశీలించేందుకు మంత్రి ప్రాజెక్ట్ ను సందర్శించారు.

**PTC**

-----------------------------

**VP-PREAMBLE:**

రాజ్యాంగ పీఠిక రాజ్యాంగానికి ఆత్మ వంటిదని దానిని మార్చడానికి వీలులేదని ఉపరాష్ట్రపతి జగదీప DHANKAR అన్నారు భారత్ మినహా ప్రపంచంలో ఏ రాజ్యాంగానికి పీఠికను మార్పులు చేయలేదని ఆయన అన్నారు. న్యూఢిల్లీలో ఒక పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన పీఠిక ఆధారంగానే రాజ్యాంగాన్ని విస్తరించారని అయితే దేశంలో అత్యవసర కాలంలో ప్రజలు బానిసలుగా ఉన్న సమయంలో రాజ్యాంగంలో మార్పులు చేశారని ఆయన అన్నారు.

**BYTE JAGADHEEP DHANKAR**

పీఠికలో సామ్యవాద లౌకికవాద సమగ్రత పదాలను  అదనంగా చేర్చడం రాజ్యాంగ రూపకర్తల ఆశయాలను వమ్ము చేసిందని ఆయన అన్నారు.

**NSD**

----------------------

**STRIKE:**

రాష్ట్రంలో ఉన్న మొత్తం 34 ప్రభుత్వ వైద్య కళాశాలలకు చెందిన డాక్టర్ల తరఫున ప్రతినిధి గా ఉన్న తెలంగాణ జూనియర్ డాక్టర్ల సంఘం సోమవారం నుంచి నిరవధిక రాష్ట్రవ్యాప్త సమ్మె చేపట్టనున్నట్లు ప్రకటించింది స్టైపండ్లు మౌలిక సదుపాయాలు వైద్య కళాశాల ఆసుపత్రుల్లో పని పరిస్థితుల వంటి అపరిష్కృత సమస్యల పట్ల నిరసనగా ఈ సమ్మె జరుపనున్నట్లు డాక్టర్ల సంఘం ప్రకటించింది వైద్య విద్యా డైరెక్టర్ డాక్టర్ ఏ నరేంద్ర కుమార్ కు రాసిన లేఖలో జూనియర్ డాక్టర్ల సంఘం తాము 2024 నవంబర్ నుంచి పదే పదే విజ్ఞప్తులు చేసినప్పటికీ తమ సమస్యలను పరిష్కరించే ప్రయత్నాలు జరగలేదని ఆరోపించింది.

**PN**

-------------------------

**POSTER**

హలో అన్ ఎంప్లాయిడ్ చలో సెక్రటేరియట్ అనే పోస్టర్ను నిరుద్యోగ యువకులతో కలిసి మాజీ మంత్రి బీఆర్ఎస సీనియర్ నాయకుడు హరీష్ రావు ఈరోజు తెలంగాణ భవన్లో ఆవిష్కరించారు ఉస్మానియా విశ్వవిద్యాలయం అశోక్ నగర్కు చెందిన నిరుద్యోగులు, పెద్ద సంఖ్యలో ఈరోజు తెలంగాణ పవన్ కు వచ్చారు నిరుద్యోగులకు చేసిన హామీలను నెరవేర్చాలని అంటూ జులై 4వ తేదీన బీఆర్ఎస్ పార్టీ చలో సెక్రటేరియట్ ఊరేగింపు పిలుపునిచ్చింది నిరుద్యోగులకు బిఆర్ఎస్ పూర్తిగా మద్దతు ఇస్తుండగా సిపిఎం పార్టీ కూడా చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి మద్దతు ప్రకటించింది.

**PN**

-----------------------

**MORTATLITY RATE**

మన దేశంలో ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో మరణాల రేటును 78% మేరకు తగ్గించగలిగారు భౌగోళికంగా ఉన్న 61% తగ్గుదలను మించి మనదేశంలో 78% మేరకు ఈ మరణాలు తగ్గాయని యునైటెడ్ నేషన్స్ అంతర్ సంస్థ శిశు మరణ అధ్యయన బృందం తెలియచేస్తుంది. 2024 నివేదిక ప్రకారం మనదేశంలో నవజాత శిశువుల మరణాల రేటు కూడా 70% మేరకు తగ్గిందని భౌగోళికంగా ఇది 54% ఉందని వెల్లడించారు. టీకా కరణ కార్యక్రమాన్ని విస్తరించడం ద్వారా జనాభాలో ప్రతి వర్గాన్ని చేరుకునేందుకు భారత్ ఒక

చురుకైన సమ్మిళితమైన విధానాన్ని అనుసరించి ముమ్మరమైన నిరంతరాయమైన ద్వారా మొత్తం జనాభాకు ఈ కార్యక్రమాన్ని విస్తరించిందని నివేదికలో పేర్కొన్నారు. మనదేశంలో ఎటువంటి టీకా పొందని పిల్లల నిష్పత్తి 2023లో మొత్తం జనాభాలో 0.1% కదా 2024లో ఇది 0.06% శాతానికి తగ్గింది.

**NSD**

-------------------------------

**ANNAPURNA CANTEEN**

జిహెచ్ఎంసి అన్నపూర్ణ క్యాంటీన్ల పేర్లను ఇందిరా కంటిన్లుగా మార్చాలన్న ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా BRS కార్పొరేటర్లు ఈరోజు ధర్నా చేయడంతో జిహెచ్ఎంసి కేంద్ర కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది ప్లాకార్డులు ధరించిన కార్పొరేటర్లు ఈ పథకం పేరును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసి కార్యాలయంలోకి ప్రవేశించేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రయత్నించగా పోలీసుల వారిని గేటు వద్ద ఆపడంతో ప్రతిష్ట నెలకొంది మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కూడా ఈ నిరసన ప్రదర్శనకు వచ్చి కార్యకర్తలకు సంఘీభావం ప్రకటించారు.

**SHANKAR**

--------------------

**BOOK:**

పోలీస్ అధికారి కిల్లాడ సత్యనారాయణ రచించిన బహుముఖ బనారస్ అనే పుస్తకాన్ని మాజీ ఉప రాష్ట్రపతి M Venkaiah Naidu ఈరోజు ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో కాశీ నగరంలో ఉన్న అనేక పార్శ్వాలను ఆవిష్కరించారని పాఠకులకు అవగాహన కలుగుతుందనీ చెప్పారు.

**PN**

----------------------

**MANAGE:**

జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ మేనేజ్ ఈరోజు తొమ్మిదవ శాతకోత్సవం జరుపుకుంది రాజేంద్రనగర్ క్యాంపస్ లో జరిగిన 2023 25 విద్య సంవత్సరానికి గాను 120 మంది విద్యార్థులకు వ్యవసాయ వ్యాపార నిర్వహణలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా లో ప్రధానం

చేశారు తెలంగాణ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డాక్టర్ పి విద్యాసాగర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**PN**

------------------------

**KTR**

బీఆర్ఎస్ నాయకత్వం ప్రతిష్టను దెబ్బతీసేందుకు అవమానకరమైన సందేశాలను అసత్యాలను ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్య తీసుకుంటామని డిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారకరామారావు హెచ్చరించారు ఈ ప్రచారాన్ని ఖండిస్తూ ఆయన జర్నలిస్టులమన్న ముసుగులో కొంతమంది వ్యక్తులు తన పైన పార్టీ పైన దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

**PN**

------------------------

**WEATHER**

రానున్న ఐదు రోజుల్లో తెలంగాణలో అక్కడక్కడ ఉరుములతో కూడిన జల్లులు పడతాయి. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం తన రోజువారి నివేదికలో తెలియచేస్తుంది నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో బలహీనంగా ఉన్నాయి గత 24 గంటల్లో ఒక్కటి రెండు చోట్ల వర్షాలు కురిసాయి.

**PN**

------------------------

**ASIFABAD**

ఆసిఫాబాద్ జిల్లాలో ఉన్న తిర్యాని మండలం మరోసారి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. నీతి ఆయోగ్ విడుదల చేసిన మార్చి 2025 త్రైమాసికపు తాజా డెల్టా ర్యాంకింగ్స్‌లో, దేశవ్యాప్తంగా ఉన్న 500 ఆకాంక్షిత బ్లాకులలో దక్షిణ జోన్‌లో మొదటి స్థానం తోపాటు దేశవ్యాప్తంగా 4వ స్థానం సాధించినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**పీటీసీ/ఆసిఫాబాద్**

-----------------------

**PEDDAPALLI**

పెద్దపల్లి జిల్లా మంథని ప్రాంత అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. గోదావరి నది పై మంథని నుంచి శివారం వరకు 125 కోట్లతో చేపట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు,162 కోట్ల రూపాయలతో మంథని పట్టణానికి 9.4 కిలోమీటర్ల మేర 4 లైన్ రింగ్ రోడ్డు ఈరోజు ఆయన భూమి పూజ చేశారు.

**పీటీసీ/పెద్దపల్లి**

------------------------

**SANGAREDDY**

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి, డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్పీచ్ థెరపిస్ట్ పోస్టులకు, నోటిఫికేషన్ ను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు విడుదల చేసింది. జూలై 10 నుంచి అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తులు స్వీకరించనున్నారు.

**పీటీసీ/సంగారెడ్డి**

---------------------

**JAGITIAL**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తున్నదని-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సత్వరమే నిర్మాణాలు పూర్తి చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండల కేంద్రం లో 191 లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి పత్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి అందజేసారు.

**పీటీసీ/జగిత్యాల**

------------------

**PEDDAPALLI POLICE**

శాంతి భద్రతల, నేరాల నియంత్రణ  విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా నిరంతరం అధికారులు, సిబ్బంది సమన్వయంతో  అప్రమత్తంగా వుండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులకు సూచించారు.

**పీటీసీ/పెద్దపల్లి**

--------------------

**HEALTH**

సీజనల్ వ్యాధుల నియంత్రణకు కృషి చేయాలని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ డాక్టర్ ఎస్ .సంగీత సత్యనారాయణ  సూచించారు. ఈరోజు  హరిత కాకతీయ హనుమకొండలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సీజనల్ వ్యాధులు ఆరోగ్య కుటుంబ సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.

**పీటీసీ/వరంగల్**

-------------------

**OIL PALM**

రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా చేవెళ్ల , మంచాల, కందుకూరు, తలకొండపల్లి, ఫరుఖ్ నగర్ మండలాలలోని 111 మంది రైతులకు సంబంధించిన 557 ఎకరాలలో ఈరోజు ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఆయిల్ పామ్ గెలల ధర టన్నుకు 12000 నుంచి 18748 రూపాయలకు పెంచామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

**PN**

------------------------

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 28th JUNE, 2025**
**SDP:BL (Released at 16:30) PAGE NO: 01**

**P V:** Chief Minister Revanth Reddy, his cabinet colleagues and other leaders paid rich tributes to former Prime Minister P V Narasimha Rao on his 104th birth anniversary. Revanth Reddy paid floral tributes to the portrait of Narasimha Rao at his residence in Jubilee Hills, an official release said. Deputy Chief Minister Mallu

Bhatti Vikramarka and other ministers visited 'PV Gyan Bhoomi' on Tank Bund Road Hyderabad and paid tributes to the departed leader. BJP MP Laxman, former MLC N Ramchander Rao, BJP spokesperson and Narasimha Rao's grandson N V Subhash also offered tributes to the former Prime Minister. Accusing the Congress of "failing" to honour Narasimha Rao, Laxman said it was the NDA government led by Prime Minister Narendra Modi that recognised the former PM's stellar contributions by conferring Bharat Ratna award on him. BRS Working President K T Rama Rao said the former Prime Minister was a reformist, polyglot, poet and statesman. The previous BRS regime in Telangana honoured Narasimha Rao by naming the State's veterinary university and the popular Necklace Road in Hyderabad after him. DESK 15

**KTR:** BRS working president, KTaraka Rama Rao vowed to take legal action against those responsible for spreading falsehoods and defamatory content in a bid tarnish the reputation of the BRS leadership. Condemning the nefarious campaign, Rama Rao held certain individuals, whom he described as "hiding behind the guise of journalists," responsible for orchestrating a deliberate smear campaign against him and the BRS.PN 6

WEATHER: Thunderstorms accompanied by lightning are likely to occur at isolated places in Telangana during the next five days. The Meteorological Centre said in its daily weather report that strong surface winds with speeds are likely to occur at isolated places in all districts of the State. The southwest monsoon has been weak over the State. Rain occurred at one or two places over Telangana during the last 24 hours, the report added. PN 6

**STRIKE:** The Telangana Junior Doctors Association (TJUDA), representing doctors across all 34 government medical colleges in the State, has announced an indefinite Statewide strike beginning from Monday. The Doctors Assoication cited unresolved issues related to stipends, infrastructure, and working conditions in medical colleges. In a letter addressed to the Director of Medical Education, Dr A. Narendra Kumar, the association stated that despite repeated representations since November 2024, their concerns have remained unaddressed. PN 7

**VP-PREAMBLE:** Vice President Jagdeep Dhankhar today said Preamble of any constitution is its soul and it is not changeable. He said except India, no other Constitution's Preamble has undergone change. Addressing a book release function in New Delhi, Dhankhar said, Preamble is the basis on which the constitution has grown, but devastatingly, a change was effected at a time when people were virtually enslaved during emergency. Dhankhar said, addition of words Socialist, Secular and integrity in the Preamble during the Emergency signal betrayal of the mindset of the framers of the Constitution. **(BYTE :V P) 8**

**MANAGE:** The National Institute of Agricultural Extension Management (MANAGE) celebrated its 9th Convocation Ceremony today at its Rajendranagar campus, awarding Post Graduate Diplomas in Management (AgriBusiness Management) [PGDM-ABM] to 120 students of the 2023–25 batch. Chief Postmaster General, Telangana Circle, Dr P Vidyasagar Reddy graced the event. Speaking on the occasion, Dr Vidyasagar Reddy encouraged graduates to aim for excellence, adopt emerging technologies like AI, and work towards enhancing agricultural productivity, farmers' incomes, and rural employment. Director General of MANAGE Dr Sagar Hanuman Singh reaffirmed the institute's commitment to academic excellence, highlighting its consistent 100 per cent placement record. Later the Chief Guest conferred degrees and presented gold, silver, and bronze medals to meritorious students. PN 12

**ANNAPURNA CANTEEN:** Tension prevailed at the GHMC headquarters today as BRS corporators staged a protest against the government's decision to rename Annapurna Canteens as Indira Canteens. Holding placards, the corporators demanded retaining of original name of the scheme. The protest intensified when BRS activists attempted to enter the GHMC office premises but were stopped by

the police at the gate, leading to a brief standoff. Former minister Talasani Srinivas Yadav also joined the protest and sat alongside the corporators in solidarity. Speaking on the occasion, Talasani slammed Congress government for what he called an arbitrary move. He said to change the name, it should be done through a GHMC Council resolution with majority approval. SHANKAR 10



**MORTALITY RATE:** India has achieved a 78 per cent decline in under-five mortality rate surpassing global reduction of 61 per cent. As per United Nations Inter-agency group for child mortality estimation 2024 report, the Neonatal Mortality Rate has also declined by 70 per cent as compared to 54 per cent globally. Union Health Ministry said with continued focus on improving vaccine coverage, India has taken a proactive and inclusive approach to reach underserved populations. As a result of continued and intensified implementation of vaccination drives, India's percentage of zero-dose children to total population has also declined from 0.11 per cent in 2023 to 0.06 per cent in 2024. NSD 9

**GOVT – RAW:** The Union Government has appointed senior IPS officer Parag Jain as the next Secretary of the Research and Analysis Wing (RAW) for a term of two years. Jain, who is a 1989-batch IPS officer of the Punjab cadre, will succeed Ravi Sinha. The appointment committee of the cabinet has approved the appointment of Parag Jain.NSD 5

**POSTER:** Former minister and senior BRS leader Harish Rao released the 'Hello Unemployed.. Chalo Secretarial' poster along with unemployed youth at Telangana Bhavan today. As part of this 'Unemployed people from Osmania University and Ashok Nagar came to Telangana Bhavan in large numbers. The BRS party called on

the Chalo Secretariat on July 4 to fulfill the promises made to the unemployed. BRS fully supports the Chalo Secretariat program for the unemployed. The unemployed said CPM party has supported the Chalo Secretariat for the unemployed. PN 8

**FLYOVER :** Chief Minister Revanth Reddy inaugurated the 1.2-kilometer PJR) flyover built from ORR to Kondapur this evening.. The flyover name after formal minister P.Janardhan Reddy. The flyover once opens the traffic in the route from Madhapur area to Shamshabad Airport and the Financial District area will be smooth. There will be an opportunity to eliminate traffic problems. The flyover has been constructed by the GHMC at a cost of 446.13 crore Rupees. Previously, it took an average of 12 minutes to travel through this route, but now it takes only 2 minutes on the flyover, according to a press release from the GHMC.DESK 9



**MONSOON:** The Telangana Integrated Command and Control Centre conducted a comprehensive training session on monsoon preparedness for all nominated Joint Action Teams (JATs) at TGICCC Towers in Banjara Hills today. As many as 465 members including in-charge officers and personnel from various departments - Traffic police, TGSPDCL, HMWS&SB, GHMC and HYDRAA attended training session. During the session Command Control Director V.B. Kamalasan Reddy focused on coordinated response to monsoon to tackle challenges, especially management of 141 pre-identified water-logging points under GHMC limits. PN

**HEADLINES :**

1. Vice President Jagdeep Dhankhar says Preamble of any constitution is its soul and it is not changeable.
2. India achieves 78 per cent decline in under-five mortality rate surpassing global reduction of 61 per cent.

3. Chief Minister Revanth Reddy, his cabinet colleagues and other leaders pay rich tributes to former Prime Minister P V Narasimha Rao on his 104th birth anniversary.
4. BRS Party protests against State Government decision to rename Annapurna Canteens.

**ORDER:**

VP-PREMIABLE – MORTATLITY RATE – PV — STRIKE – GOVT.- RAW // **BREAK//** FLYOVER- POSTER – ANNAPURNA CANTEEN- MANAGE – WEATHER- MONSOON – KTR- OTHER ITEMS IF ANY